రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజయం

ముకరంపుర, జనవరి 12: ఖమ్మంలో జరిగిన ట్రాన్స్ కో, డిస్కం రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో ఖమ్మంపై కరీంనగర్ జట్టు విజయం సాధించింది. జిల్లా జట్టు కెప్టెన్ మద్దెల రవీందర్‌తో పాటు టీంను ఆదివారం కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ రమేశ్ బాబు, టౌన్ డీఈ రాజం, కరీంనగర్ రూరల్ డీఈ తిరుపతి, టౌన్ -1 ఏడీఈ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జనవరి 12 : కరీంనగర్ విశ్వబ్రాహ్మణ ఫార్మా ఎంప్లాయీస్ అసోసియేషన్ (కేవీపీఏ) ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను ఆదివారం ఎలగందుల మహమ్మాయి దేవి ఆలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఏ అధ్యక్షుడు కట్ట ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంగల నవీన్, కోశాధికారి కోటగిరి శ్రీనివాస్, అసోసియేషన్ కమిటీ సభ్యులు మదన్ మోహన్, దేవేందర్, నాగరాజు, తిరుపతి, హరీశ్ కుమార్, శ్రీనివాస్, శంకర్, వినేష్ పాల్గొన్నారు.

క్రీడలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

విజేతలను అభినందిస్తున్న తిరుపతి

గంగాధర, జనవరి 12: క్రీడల కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని డీవైఎఫ్‌వై జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి డిమాండ్ చేశారు. ఆదివారం డీవైఎఫ్‌వై మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని కురిక్యాలలో కబడ్డీ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌వై నాయకులు సురేశ్‌నాయక్, కిరణ్, సంతోష్, రాజేశ్, రాహుల్, అభిషేక్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

నగరంలో యువసేవ పురస్కారం అందజేస్తున్న మేయర్ వై సునీల్‌రావు

రామడుగు: వెలిచాలలో వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ వీర్ల సరోజన

కొత్తపల్లి/హౌసింగ్‌బోర్డుకాలనీ/తెలంగాణచౌక్/రామడుగు/గంగాధర/శంకరపట్నం, జనవరి 12: జిల్లా వ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ, వివేకానందుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్, ఇన్‌చార్జి డీఆర్‌వో పవన్‌కుమార్, కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేశ్‌బాబు, యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్, డీఆర్డీవో శ్రీధర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఎ.కిరణ్ కుమార్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. నగరంలోని శివ థియేటర్ చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి మేయర్ వై సునీల్‌రావు స్థానిక కార్పొరేటర్ రాపర్తి విజయతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్ కచ్చు రవీందర్, డివిజన్ వాసి రాపర్తి ప్రసాద్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. నగరంలోని జ్యోతినగర్‌లో వివేకానంద విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కనకయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లాయుజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామడుగు మండలం వెలిచాలలో మాజీ సర్పంచ్ వీర్ల సరోజన వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వెదిర అనుబంధ గ్రామం రాజాజీనగర్ క్రాస్‌రోడ్డులోని వివేకానంద స్వామి విగ్రహానికి జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని రంగశాయిపల్లిలో మండల ధర్మజాగరణ సమన్వయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మంలో మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక రాజశేఖర్‌గౌడ్ పాల్గొని వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గంగాధర మండలం గర్శకుర్తిలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించగా, నాయకులు దూలం కళ్యాణ్, పంజాత ప్రశాంత్, శ్రీతి చంద్రశేఖర్, రేండ్ల శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, చిందం ఆంజనేయులు, వొడ్నాల రాజు, లక్ష్మణ్, శ్రీనివాస్, సుభాష్, వెంకటేశ్, కనకయ్య, శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు. శంకరపట్నం మండలం కేశవపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో వివేకానందుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీజేపీ మండలాధ్యక్షుడు ఎనుగుల అనిల్, యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొంటోని అభిలాష్, యూత్ సభ్యులు ప్రసాద్, సుధీర్, రవి, శ్రీధర్, అర్జున్, శశి, అనుదీప్ పాల్గొన్నారు.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి: మేయర్

కొత్తపల్లి, జనవరి 12 : స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నగర మేయర్ వై సునీల్ రావు సూచించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి యువ సేవ పురస్కార్-2025 అవార్డులను ప్రదానం చేశారు. జ్యోతినగర్‌లోని జరిగిన కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ, యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో పయనించాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యువజనసమితి అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వోడ్నాల రాజు, కార్పొరేటర్ రాపర్తి విజయ, కచ్చు రవి, నాంపల్లి శ్రీనివాస్, యువజన, స్వచ్ఛంద, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చివరి లబ్ధిదారుడి వరకు పథకాలు అందాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

కరీంనగర్, జనవరి 12 (నమస్తే తెలంగాణ) : చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ ప్రయోజనాలు అందాలని రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా ఇస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండా రాష్ట్రంలో 66.7 లక్షల ఎకరాల్లో సాగు చేసి 155 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించామని, రేషన్ కార్డులపై ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నం బియ్యం అందిస్తామని తెలిపారు. ఈ పథకాల అమలులో అధికారులకు 24 గంటలు అందుబాటులో ఉండి సహకరిస్తామని, పారదర్శకంగా పథకాలు అమలు చేయాలని కోరారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలకు చేరవేస్తున్నందుకు అధికారులను అభినందించారు. సాగు యోగ్యత ఉన్న భూములకే రైతు భరోసా అందిస్తామని చెప్పారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను అధికారులు సక్రమంగా అమలు చేయాలని, నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాలని కోరారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, డాక్టర్ సంజయ్‌కుమార్, మేడిపల్లి సత్యం, ఠాకూర్ మక్కాన్ సింగ్, సీహెచ్ విజయరమణారావు, ఎమ్మెల్సీలు టీ జీవన్ రెడ్డి, టీ భానుప్రసాద్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, అరుణశ్రీ, లక్ష్మీకిరణ్, అబ్దుల్ అజీజ్, భీమా నాయక్, వేణు, బీఎస్ లత తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు, దళితబంధు సాధన కమిటీ సభ్యులు

జమ్మికుంట టౌన్(హుజూరాబాద్ టౌన్), జనవరి 12: కరీంనగర్‌లో మంత్రుల సమీక్షా సమావేశానికి వెళ్లకుండా ఆదివారం బీఆర్ఎస్ నాయకులు, దళితబంధు సాధన కమిటీ సభ్యులను పోలీసులు అడ్డుకొని, ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. దళితబంధు రెండో విడుత నిధులు ఇవ్వాలని ప్రజాస్వామ్యబద్ధంగా అడిగితే అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. అరెస్టైన వారిలో ములుగు దిలీప్, గాజుల భాస్కర్, కొలువూరు సురేశ్, మంద రాజేశ్ ఉన్నారు.

వైభవంగా గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం

కమాన్‌చౌరస్తా, జనవరి 12: నగరంలోని వావిలాలపల్లి రామాలయంలో గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. వేద పండితుడు భారత కుమారాచారి, ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణాచార్యులు వైదిక నిర్వహణలో నిర్వహించిన కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజాఅశోక్ రావు పాల్గొని, స్వామివారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి, ఆలయ ప్రధాన కార్యదర్శి బీవీ రావు, కోశాధికారి సిరికొండ వెంకటేశం, పవన్ రావు, ప్రవీణ్ రావు, రమ్యకృష్ణ, రవీందర్ రావు, డాక్టర్ సంజీవ్ రావు, తదితరలు పాల్గొన్నారు. రాంనగర్‌లోని రమాసహిత సత్యనారాయణస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో వైభవంగా గోదాదేవి కల్యాణం దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షుడు మల్లికార్జున రజనీదేవీ రాజేందర్ దంపతులు కనుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చల్ల హరికృష్ణ, మాజీ చైర్మన్ ఏ కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

మెడికల్ క్రికెట్ టోర్నీ విజేత ఆర్‌సీఏ జట్టు

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎంఎల్‌సీ అభ్యర్థి, వైద్యులు

కొత్తపల్లి, జనవరి 12: కరీంనగర్‌లోని సెయింట్ అల్ఫోన్స్ పాఠశాల మైదానంలో వారం రోజులుగా జరుగుతున్న కరీంనగర్ మెడికల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం ముగిసింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ హరికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రికెట్ టోర్నీలో 38 జట్లు పోటీ పడగా, కరీంనగర్‌కు చెందిన ఆర్‌సీఏ జట్టు విజయం సాధించగా, రన్నరప్‌గా ఆదర్శ జట్టు నిలిచింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేశ్, సీనియర్ వైద్యుడు సీహెచ్ రమణాచారి హాజరై బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకుడు, వైద్యులు మాట్లాడుతూ, క్రీడల్లో యువత టాలెంట్ వెలుగులోకి రావడానికి ఇలాంటి పోటీలు వేదికగా నిలుస్తాయన్నారు. భవిష్యత్‌లో మెగా క్రికెట్ టోర్నీని నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రాంకిరణ్ పొలాస, శ్రీనివాస్, శ్రవణ్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో సుందరగిరి డెయిరీకి మొదటి బహుమతి

చిగురుమామిడి, జనవరి 13: కరీంనగర్ డెయిరీ పరిధిలో పాల ఉత్పత్తిలో మండలంలోని సుందరగిరి డెయిరీ మొదటి స్థానంలో నిలువగా, ఆదివారం కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎఫ్‌వో సీహెచ్. బాలామణి, డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు డెయిరీ గ్రామాధ్యక్షుడు పిట్టల తిరుపతి, డైరెక్టర్లకు జ్ఞాపిక, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డెయిరీ అధ్యక్షుడితో పాటు డైరెక్టర్లు గండికోట చిన్న శ్రీనివాస్, బట్టు మల్లయ్య, శ్రీ మూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్, పత్తెం రమేశ్, గందే రాజు, తాళ్లపల్లి సంపత్, కాశబోయిన రమేశ్, ఎనగందుల శారద, డెయిరీ కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్, వెంకటేశ్, గంగరాజు, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ

గంగాధర, జనవరి 12: మధురానగర్‌లో ఓ ఫర్టిలైజర్ దుకాణంలో చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ మధురానగర్ చౌరస్తాలో వెంకటేశ్వర రైతు డిపోను నిర్వహిస్తున్నాడు. రోజు మాదిరిగానే శనివారం రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లిన శ్రీనివాస్, తిరిగి ఆదివారం దుకాణం తెరవడానికి రాగా షెట్టర్ సగం వరకు తెరిచి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు షెట్టర్‌ను తెరిచిచూడగా, వస్తువులు చిందరవందగా పడి ఉన్నాయి. కౌంటల్‌లో ఉన్న రూ.50 వేలు చోరీకి గురైనట్లు, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. మధురానగర్‌లో దొంగతనం జరుగడంతో దుకాణాదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సూచించారు.

కరీంనగర్ డెయిరీలో ముగ్గులను పరిశీలిస్తున్న జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి, డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్ రావు

ముగ్గుల పోటీల్లో విజేతకు బహుమతి అందజేస్తున్న పార్వతీనగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తంగెళ్ల విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

కమాన్‌చౌరస్తా, జనవరి 12 : జిల్లా కేంద్రంలోని కరీంనగర్ డెయిరీలో సంక్రాంతి సంబురాల్లో భాగంగా ముగ్గుల పోటీలు చైర్మన్ సీహెచ్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి హాజరై, ఆకట్టుకునే ముగ్గులను ఎంపిక చేశారు. అనంతరం విజేతలకు బహుమలు ప్రదానం చేశారు. మొదటి బహుమతి యూ సరిత, ఎంపీఐ నూకలమర్రి, ద్వితీయ బహుమతి ఏ రాధిక, ఎంపీఐ నవాబుపేట, మూడో బహుమతి అనూజ, ఎంపీఐ గాజులపల్లి అందుకున్నారు. అలాగే, మార్కెటింగ్ విభాగం నుంచి ఈ రజిత, ఎస్ అక్షర, వీ స్రవంతి బహుమతులు గెలుపొందారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ డాక్టర్ సీ శంకర్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

హుజూరాబాద్ టౌన్, జనవరి 12: పట్టణంలోని కాకతీయకాలనీలో వాసవీ వనిత క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, పతంగుల సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక హాజరయ్యారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నంగునూరి శైలజ, ప్రెసిడెంట్ నార్ల అర్చన, సెక్రటరీ శివనాధుని స్వప్న, ట్రెజరర్ చీకోటి త్రివేణి, విజేతలు హర్షిణి, రక్షిత, వైష్ణవి,శ్రీ హాన్సినీ, అంజనీ పాల్గొన్నారు.

పార్వతీనగర్ వెల్ఫేర్ కమిటీ ఆధ్వర్యంలో

తెలంగాణచౌక్, జనవరి 12: నగరంలోని పార్వతీనగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు తంగెళ్ల విష్ణువర్ధన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలో వంద మంది మహిళలు పాల్గొని, సంకాంత్రి పండుగ వైభవాన్ని చాటేలా రంగవల్లులు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథితులుగా కార్పొరేటర్ ఐలేందర్‌యాదవ్, బీజేపీ జిల్లా వాణిజ్యసెల్ కన్వీనర్ పసుపులేటి శివానందం హాజరై, పోటీల నిర్వాహకులను అభినందించారు. విజేతలకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

అచీవర్స్ పాఠశాలలో..

విద్యానగర్, జనవరి 12: అచీవర్స్ పాఠశాల, అలియన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, ప్రముఖ ఇంజినీర్ కోల అన్నారెడ్డి, గాలిపెల్లి నాగేశ్వర్, అలియన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్ వెంకటేశ్వర్లు ముగ్గుల పోటీలను ప్రారంభించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, పాల్గొన్నవారందరికీ ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల డైరెక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సీహెచ్ పల్లవి, పాఠశాల సిబ్బంది, అలియన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు చీకోటి శ్రీనివాస్ గాంధీ, కొంజర్ల మహేశ్, ఎస్ఎల్ వీఎం ఎస్ ఎం ప్రసాద్, ఎం విద్యసాగర్ రెడ్డి, సోమారపు వెంకటేశ్వర్లు, పుల్లల శ్యాం, పండుగ నాగరాజు పాల్గొన్నారు.

కేశవపట్నంలో..

శంకరపట్నం, జనవరి 12: కేశవపట్నం జీపీ ఆవరణలో నందన్ (చోటు) స్మారక ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా, విజేతలకు పోటీల నిర్వాహకుడు గాజుల శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా గృహ హింస రక్షణ చట్టం జిల్లా సోషల్ కౌన్సిలర్ ఐత పద్మావతి, బీసీ ఆజాదీ మహిళా మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు చిందం సునీత హాజరై, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

గోపాల్‌రావుపేటలో క్రికెట్ టోర్నమెంట్‌ను బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీశ్‌రెడ్డి

ఉత్సాహంగా క్రికెట్ టోర్నమెంట్లు

రామడుగు, జనవరి12 : మండలంలోని పలు గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్లు ప్రారంభమయ్యాయి. గోపాల్‌రావు పేట నేచర్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా కేంద్రానికి చెందిన ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీశ్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, బ్యాటింగ్ చేశారు. అనంతరం సతీశ్ మాట్లాడుతూ, యువత లక్ష్యసాధనలో భాగంగా ఉన్నత విద్యతో పాటు ఏదో ఒక క్రీడలో రాణించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. కాగా, ఈ పోటీల్లో సుమారు 30 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకుడు నేచర్ యూత్‌క్లబ్ అధ్యక్షుడు కాసారపు పరశురాములు గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని గడికోట క్రీడా మైదానంలో ఆర్ పీఎల్ సీజన్ 4 క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ వైస్ ఎంపీపీ పూరెల్ల గోపాల్‌గౌడ్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇక్కడి టోర్నమెంట్ మొదటి బహుమతిగా గ్రామానికి చెందిన పూరెల్ల శేఖర్ రూ.10వేలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సీనియర్ క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

స్మారక క్రికెట్ టోర్నీ ప్రారంభం

క్రీడాకారులతో బీఆర్ఎస్ నాయకుడు పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్ రూరల్, జనవరి 12: మండలంలోని మన్నెంపల్లిలో నాంపల్లి బాలరాజు, నాంపల్లి రాజు స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొన్నం అనిల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసికోల్లాసనికి దోహదపడతాయన్నారు. క్రీడాకారులందరూ గెలిచినా, ఓడినా క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఓటమిని గెలుపునకు పునాదిగా మలచుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బూడిద వేణుకుమార్, పీఏసీఎస్ డైరెక్టర్ నాంపల్లి ఆంజనేయులు, నాంపల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు.

కొనోకార్పస్ చెట్లు తొలగించాలి

కలెక్టరేట్, జనవరి 12: సుప్రీంకోర్టు సూచన మేరకు పర్యావరణానికి ముప్పుగా పరిణమించిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.ఓంప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని గీతాభవన్ సమీపంలో గల ఆసంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, డెవిల్ ట్రీగా పిలువబడే ఈ చెట్ల మూలంగా మానవుల్లో శ్వాసకోశ వ్యాధులతో పాటు అస్తమా సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించిన కోర్టు వీటిపై నిషేధం విధించాలని సూచించిందని గుర్తు చేశారు. తక్కువ నీటితో ఎక్కువ ఎత్తు పెరుగుతుందనే భావనతో అత్యధిక మంది వీటిని తమ ఇళ్ల ఎదుట పెంచుతున్నారని, నగరంలోని ప్రధాన రహదారులపై కూడా నాటగా వాయుకాలుష్యాన్ని వెదజల్లుతున్నట్లు వైద్యులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ చెట్ల వేర్లు ఏకంగా 80 మీటర్ల లోతులోకి కూడా వెళ్లి, నీటి నిల్వలను పీల్చుతున్నట్లు గుర్తించినట్లు వెల్లడించారు. పలు జిల్లాల్లో వీటిని తొలగించాలని అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్న క్రమంలో నగరంలో కూడా పూర్తిగా నిర్మూలించి, ప్రజారోగ్యాన్ని కాపాడాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు కె.తిరుపతి, ఎంఏ మాజిద్, వైనాల రాములు, బోనాల మహేశ్‌కుమార్, వైద్యుల రమేశ్, పంజాల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరంలో స్వామి వివేకానంద ట్రస్టు, ఐఎంఏ బాధ్యులు

రక్తదాన శిబిరం

విద్యానగర్, జనవరి 12: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద విద్యా పరిషత్ ట్రస్టు, ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాలోని తలసీమియా వ్యాధితో బాధ పడుతున్న పిల్లల కోసం ఆదివారం స్థానిక ఐఎంఏ హాల్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో ట్రస్టుకు చెందిన 25 మంది యువకులు, యూరాలజిస్ట్ డాక్టర్లు కృష్ణమూర్తి, శ్రీకాంత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను ట్రస్ట్ చైర్మన్ తుడి కళ్యాణ్, ప్రధాన సలహాదారు సీఏ ఎల్లంకి అనిల్‌కుమార్, డైరెక్టర్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పొలాస రాంకిరణ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నరేశ్, కార్యదర్శి డాక్టర్ నవీన్, కోశాధికారి డాక్టర్ విజయ్ అభినందించారు. కార్యక్రమంలో శ్రీరామోజు సంగీత, హమ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ధనపూరి సాగర్, అరుణ్ ధీరజ్, ప్రతిమ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వివేకానంద, డాక్టర్ అమిత్‌కుమార్, డాక్టర్ సాజీద్, డాక్టర్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

కుక్కదాడిలో ఒకరికి తీవ్రగాయాలు

వీణవంక, జనవరి 12: చల్లూరులో ఆదివారం వీధికుక్క దాడిలో గ్రామానికి చెందిన యాసర్ల ఓదెలుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనానికి సమాచారం అందించగా, అంబులెన్స్ సిబ్బంది చికిత్స కోసం హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు స్థానికులు తె